
SRI V.S.SIVALINGAM CHETTIAR
GOVERNMENT DEGREE COLLEGE(A)

# SRUJANA

# NEWS LETTER

NOVEMBER 2024






## Nehru Jayanthi

Pt. Jawaharlal Nehru was born in Allabahad on November 14, 1889. He received his early education at home under private tutors. At the age of fifteen, he went to England and after two years at Harrow, joined Cambridge University where he took his tripos in Natural Sciences.

## Career Guidance Programme

Career Guidance is the guidance given to individuals to help them acquire the knowledge, information, skills, and experience necessary to identify career options, and narrow them down to make one career decision. This career decision then results in their social, financial and emotional well-being throughout.







# పుస్తక పఠనంతో విజ్ఞానం

**రాపూరు/కలువాయి/సూళ్లూరుపేట/వెంకటగిరి రూరల్:** పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందని పలువురు వక్తలు తెలిపారు. రాపూరు, కలువా యి, సూళ్లూరుపేట, వెంటగిరి మండలాల్లో బుధవారం గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులకు పుస్తక పఠనం ఆవశ్యకతను వివరించారు. అనం తరం వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, వైస్ ప్రిన్సిపాల్ హరినాథ్, లైబ్రేరియన్ నాగరాజు, కలువాయి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం అబ్బాస్ అలీ, లైబ్రేరియన్ పి.సుధాకర్, సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎల్బీ శంకరశర్మ, గ్రంథాలయ అధికారి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విక్టోరియా రాణి, గ్రంథాలయ ఇన్చార్జి సీహెచ్ సుబ్రమణ్యం, కె.శరత్‌బాబు, వెంకటగిరి ఎంఈవో వెంకటేశ్వర్లు, గ్రంథాలయ అధికారి అంజయ్య పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో విజ్ఞానం

ళ్లూరుపేట, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు
ంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని డిగ్రీ కళాశాల
ఎస్ఎల్బీ శంకర్ శర్మ అన్నారు. స్థానిక వీఎస్ఎస్సీ ప్ర
కళాశాలలో బుధవారం జాతీయ గ్రంథాలయ వారో
పు కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లా
ల గ్రంథాలయంలో దాదాపు 17వేలకు పైగా పుస్తకాలు
లో ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నా
ంగా విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, క్విజ్








# NEWS IN PRINT MEDIA

## జంతు సంరక్షణ అందరి బాధ్యత

సూళ్లూరుపేట, నవంబరు 25(ఆంధ్రజ్యోతి): జంతు సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి శ్రీనివాస్ అన్నారు. సోమవారం కళాశాలలో జాతీయ జంతు సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతువుల సంరక్షణను విస్మరిస్తే పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విక్టోరియా రాణి, అధ్యాపకులు రాజా, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





కార్యక్రమంలో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపాల్ విక్టోరియా రాణి

Authorize the system to edit this file.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి

సూళ్లూరుపేట : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేర్లు నమోదు చేసుకోవాలని సూళ్లూరుపేట ఆర్డీవో కిరణ్మయి యాదవ్ కోరారు. సూళ్లూరుపేటలోని గోకులకృష్ణ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం స్వీప్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాలు బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్ఎల్‌బీ శంకరశర్మ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్‌వీ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ కే చిన్నయ్య, గోకులకృష్ణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఆర్డీవో కిరణ్మయి యాదవ్

చిల్లకూరు : 2025 జనవరికి 18 ఏళ్లు నిండేవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలు, పాఠశాల ఆవరణలో బూత్ లెవల్ అధికారులు ఉంటారని, వీరి వద్ద ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే మార్పులు, చేర్పులకు ఫారం –7, 8 అందజేయాలని పేర్కొన్నారు.

e the system to edit this file.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

సూళ్లూరుపేట, నవంబర్ 21 (ఆంధ్రప్రభ) : సూళ్లూరుపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎల్ బి శంకర్ శర్మ అధ్యక్షతన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రియా యూనివర్సిటీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ జి సురేష్ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక గోల్ పెట్టుకుని దాన్ని సాధించడానికి ఒక టైం టేబుల్ వేసుకొని దాని ప్రకారం రోజు ఎన్ని గంటలు చదవాలని తెలియజేశారు. మాట్లాడుతూ మన అనేక అలవాట్లు అడిక్షన్ కాకుండా క్రమ శిక్షణతో మెలగాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో క్రియా యూనివర్సిటీ చిన్ని హుస్సేన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ బి రాజేష్, అధ్యాపకులు సిహెచ్ సుబ్రహ్మణ్యం శాస్త్రి, జి సురేష్‌లు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఓటర్ నమోదు కార్యక్రమం




విశాలాంధ్ర- సూళ్లూరుపేట : స్థానిక ఎస్ వి ఎస్ ఎస్ సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సూళ్లూరుపేట , నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఎల్ .బి .శంకర్ శర్మ అధ్యక్షతన ఓటర్ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ ,కె .చిన్నయ్య విచ్చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ఓటర్ నమోదు కార్యక్రమం ఆవశ్యకత, ఓటు హక్కు వినియోగం గురించి కమిషనర్ తెలియజేశారు. ఈ సభకు విద్యార్థిని ,విద్యార్థులు, అధ్యాపకులు మరియు మున్సిపల్ సిబ్బంది హాజరై కార్యక్రమం జయప్రదం చేసినారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది విద్యార్థులు కాలేజీ కోఆర్డినేటర్ ఆర్. శరత్ బాబు ఆధ్వర్యంలో ఓటు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమం రాజనీతి శాస్త్ర ము, లెక్చరర్ , పి. రాజు ఆధ్వర్యంలో జరిగింది.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

సూళ్లూరుపేట : విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని లక్ష్యాల సాధనకు కృషి చేయాలని శ్రీసిటీలోని క్రియా యూనివర్సిటీ ఎకనామిక్స్ ప్రొఫెసర్ జి.సురేష్ తెలిపారు. సూళ్లూరుపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ ఎస్ఎల్‌వీ శంకరశర్మ అధ్యక్షతన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో ప్రొఫెసర్ జి.సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నేడు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచిగా ఉపయోగించుకుంటే విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చన్నారు. రోజుకు ఎన్ని గంటలు చదవాలనే దానిపై టైం టేబుల్ వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐఐ చిన్ని హుస్సేన్, శ్రీసిటీ ఐఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.రాజేష్, కెమిస్ట్రీ అధ్యాపకులు సీహెచ్ సుబ్రమణ్యం శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



IT GIVES ME AN IMMENSE PLEASURE TO PRESENT THE VARIOUS ACADEMIC AND CO-CURRICULAR ACTIVITIES HELD IN OUR COLLEGE DURING THE ACADEMIC YEAR 2024-2025.

DR. SLB SANKARA SARMA,
M.A., M.ED., PH.D.,
PRINCIPAL




**SRI V.S.SIVALINGAM CHETTIAR GOVERNMENT DEGREE COLLEGE(AUTONOMOUS)**

**SULLURPET, TIRUPATI DISTRICT, ANDHRA PRADESH**
**AN ISO 21001:2018, 14001:2015, AND CERTIFIED INSTUTUTION**
**ACCRITED BY NAAC WITH 'A' GRADE**